

ఈశ్వరచంద్ర విద్యాసాగర్ పేద కుటుంబంలో జన్మిం చాడు. అతనికి బాల్యం నుంచీ చదువుపట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేది. రాత్రి సమయంలో చదువుకోవాలంటే వారి ఇంట్లో దీపం కూడా ఉండేది కాదు. చదువుపట్ల అమితశ్రద్ధ ఉన్న విద్యాసాగర్ వీధిదీపం క్రింద కూర్చుని, ఆ వెలుగులో చదువుకునేవాడు. తల్లి ఎంతో కష్టపడి, తన శ్రమతో కొడుకును చది వించేది. బాగా చదువుకోవాలన్న కొడుకు తపనను, కోరికను గుర్తించిన ఆ మాతృమూర్తి, కొడుకు చదువుకు ఆటంకం కలుగకుండా చూసుకునేది.

ఈశ్వరచంద్ర విద్యాసాగర్ ఉద్యోగం సంపా దించుకుని, ఆర్జించిన తరువాత తల్లితో చెప్పాడు, "అమ్మా, నువ్వెంతో కష్టపడి నన్ను చదివించి, ఉద్యోగస్తుడిని చేశావు. నీ ఆశీర్వాదం, నీ శ్రమ వల్ల నేను సంపాదించగలుగుతున్నాను. నీకు ఏవయినా కోరికలుంటే చెప్పు. కొడుకుగా నీకోరికను నెరవే ర్చడం, నీకు ఆనందాన్ని కలిగించడం, నిన్ను సుఖ పెట్టడం నా బాధ్యతగా నేను భావిస్తున్నాను."

కొడుకుమాటలు ఆమెకు ఎంతో సంతోషాన్ని కలిగించాయి.

"సాగర్, నా మనస్సులో మూడు కోరికలు న్నాయి. వాటిని తీర్చాలంటే నువ్వు సంపాదనలో మరింత వృద్ధిలోకి రావాలి."

విద్యాసాగర్ తిరిగి అడిగాడు, "నీ కోరికలే విటమ్మా, నగలు కావాలా? ఇల్లు కావాలా? ఖరీద యిన వస్తువులు, పట్టుచీరలు కావాలా? అవేమిటో ఇప్పుడే చెప్పు. నీ కోరికలు తీర్చడానికి ప్రయత్ని స్తాను."

"వద్దు బాబూ, సమయం వచ్చినప్పుడు నేనే చెప్తానుగా ఆ కోరికలేమిటో..." అంటూ తన మాటలను అక్కడితో ఆపేసిందావిడ.



# తల్లి కోర్కెలు తీర్చిన తనయుడు

– కె. నిర్మల

కొంతకాలం గడిచిన తర్వాత విద్యాసాగర్, "అమ్మా, నీ కోరికలేమిటో ఇప్పుడయినా చెప్పు. ఈసారికాదని, నన్ను అసంతృప్తి పరచుకు" అన్నాడు, తల్లితో.

"బాబూ, నా కోరికలు ఒకేసారి చెప్పను. ఒకదాని తర్వాత మరొక కోరిక చెప్తాను".

"సరేనమ్మా, నీ ఇష్టం. నీ మొదటి కోరికేమిటో చెప్పు" అనడిగాడు.

"మనది చిన్నగ్రామం, పైగా పేదవారే ఇక్కడ ఎక్కువమంది ఉన్నారు. మన గ్రామంలో పాఠశాల లేదు. బీదపిల్లలు చదువుకోవాలంటే, ఇతర గ్రామా లకు వెళ్ళవలసివస్తోంది. పాపం, చిన్నపిల్లలు ఎంతో అలసిపోతూ ఇబ్బందులు, కష్టాలు పడుతున్నారు. అందువల్ల, మన గ్రామంలో నువ్వొక పాఠశాల నిర్మించావంటే, నిరక్షరాస్యత లేకుండా అందరూ చక్కగా చదువుకోగలుగుతారు. నా మొదటి కోరిక ఇదేనాయనా!" అన్నదావిడ. తల్లి కోరిక తీరుస్తానని మాట ఇవ్వటమే కాక, అతి త్వరితంగా ఆమె కోర్కెను నెరవేర్చాడు.

తిరిగి, కొన్ని రోజులకు తల్లి కొడుకుతో తన రెండో కోరికను వెల్లడించింది.

"మన పల్లెలో పాఠశాలను ఏర్పాటుచేసి, పిల్ల లందరూ విద్య నేర్చుకునేందుకు తోడ్పడ్డావు. మన ఊళ్ళో వైద్యశాల లేదు. అనారోగ్యాలకు సరిఅయిన మందిచ్చే వైద్యుడు లేడు. సరయిన వైద్య చికిత్స అందక ఎందరో రోగులు ప్రాణాలు పోగొట్టుకుం టున్నారు. అందువల్ల, మన గ్రామంలో ఒక వైద్యశా లను నిర్మించి ఒక వైద్యుని ఏర్పాటుచేయి నాయనా, ఇదే నా రెండో కోరిక' అన్నది విద్యాసాగర్ తల్లి. తల్లి కోరికలను తీర్చి, తల్లిని ఆనందపెట్టడమే